ఆర్థిక సాయం అందజేత

తిరుమలగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో హోంగార్డుగా విధులు నిర్వర్తిస్తున్న రాకేష్ కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు.ఈ మేరకు తిరుమలగిరి ట్రాఫిక్ సీఐ మధుబాబు పోలీస్ సిబ్బంది సహకారంతో రాకేష్ భార్య,తల్లికి గురువారం రూ.50వేల నగదు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సై రాంచందర్,సిబ్బంది పాల్గొన్నారు.
– బొల్లారం, జూలై 4:

వైద్య ప్రముఖులకు పురస్కారాలు

ముషీరాబాద్ : ఆర్‌కే కళా సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో గురువారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో వైద్యుల దినోత్సవం సందర్భంగా పలువురికి పురస్కారాలు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్ డాక్టర్ చిల్లా రాజశేఖర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ..వివిధ విభాగాల్లో వందమంది వైద్యులకు పురస్కారాలను అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో ఆర్‌కే కళా సాంస్కృతిక సంస్థ నిర్వాహకుడు డాక్టర్ రంజిత్, బిక్కునాథ్‌నాయక్, నాని, చందు, ఆంజనేయులు, వసంతరాయలు, సంధ్య, పాల్గొన్నారు.

నష్టపరిహారం అందజేత

చిక్కడపల్లి, జూలై 4 : తల్లిదండ్రులను కోల్పోయిన కార్మికుల పిల్లలకు తెలంగాణ భవన, ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు ద్వారా మంజూరైన డిపాజిట్లను గురువారం ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని కార్మికశాఖ కార్యాలయంలో డీసీఎల్ చంద్రశేఖర్ గౌడ్ వారికి అందజేశారు. ఇటీవల కొల్లాపూర్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో కార్మికులైన భార్యాభర్తలు మృతి చెందారు. వారి ముగ్గురు పిల్లలకు రూ. 4.20 లక్షల చొప్పున సంబంధించిన డిపాజిట్లను అందజేశారు.

బోనాలకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు

అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ ● ఆలయానికి రూ.7 లక్షల విరాళం అందజేత

సికింద్రాబాద్, జూలై 4 : జంట నగరాల్లో బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించేలా తగిన ఏర్పాట్లు చేయాలని సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన చిలకలగూడలోని చారిత్రాత్మక కట్టమైసమ్మ పోచమ్మ దేవాలయాన్ని సందర్శించి, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తన వ్యక్తిగతంగా రూ.7 లక్షలను విరాళంగా అందజేసి బోనాల పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించే ఆనవాయితీని ప్రారంభించామని తెలిపారు. ఆలయాలకు నిధులను అందించే పద్ధతిని కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని తెలిపారు. ఆలయంలో ఈ నెల 28, 29 తేదీల్లో జరిగే బోనాల వేడుకలను ఘనంగా జరుపుకునేలా అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని, రాజకీయాలకు అతీతంగా ఉత్సవాలు జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ హేమ, ఆలయ చైర్మన్ కృష్ణ, కార్యనిర్వాహణాధికారి మహేందర్‌గౌడ్, నేతలు రాజా సుందర్,బండారి మహేందర్ ముదిరాజ్, సాయి యాదవ్, ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు దేవేందర్ యాదవ్ , నేతలు తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో పూజలు చేసిన అనంతరం ఆలయాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పద్మారావుగౌడ్, చిత్రంలో కార్పొరేటర్ సామల హేమ,అధికారులు తదితరులు

బోనాల జాతర ఏర్పాట్లపై సమీక్ష

చిలకలగూడ కట్ట మైసమ్మ పోచమ్మ దేవాలయంలో బోనాల జాతరకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ ఈఓ మహేందర్ గౌడ్ అన్నారు.ఈ నెల 28, 29 తేదీల్లో జరగనున్న అమ్మవారి బోనాల పండుగను పురస్కరించుకొని ఆలయంలో బోనాల జాతర ఏర్పాటపై జీహెచ్ఎంసీ, జలమండలి, లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ పోలీసులు, ఆలయ కమిటీ ప్రతినిధులతో కలిసి సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. అమ్మవారి బోనాల జాతర పండుగ సందర్భంగా అధికారులంతా తమ శాఖా పరమైన ఏర్పాట్లను పక్కాగా చేపట్టి భక్తులకు వసతులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంతోష్ కుమార్,ఆలయ చైర్మన్ కృష్ణ, ఈఓ మహేందర్, డీజీఎం కృష్ణ, ఇన్స్‌పెక్టర్ అనుదీప్, ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

బోనాల జాతర ఏర్పాట్ల పై జరిగిన సమీక్షా సమావేశంలో చర్చిస్తున్న అన్ని విభాగాల అధికారులు

ఎల్‌వోసీ అందజేత

గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్న సనత్‌నగర్ సుభాష్‌నగర్‌కు చెందిన నూర్జహాకు అత్యవసర శస్త్రచికిత్స చేయాల్సి ఉంది. కార్పొరేటర్ కొలను లక్ష్మి ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ పేద కుటుంబానికి చెందిన నూర్జహా శస్త్రచికిత్స కోసం రూ. 1.20 లక్షల ఎల్‌వోసీని మంజూరు చేయించి తలసాని ఆ పత్రాన్ని గురువారం తన నివాసంలో జరిగిన ఓ కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అధ్యక్షులు కొలను బాల్‌రెడ్డి, నాయకులు సురేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.
– అమీర్‌పేట్, జూలై 4

రేపు ఏర్పాట్లపై సమీక్ష

ఈ నెల 9న జరిగే బల్కంపేట ఎల్లమ్మ కల్యాణోత్సవానికి హాజరు కావాలని కోరుతూ దేవాలయ ఈవో కత్తా అంజనీదేవి సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు గురువారం అమ్మవారి ప్రసాదంతో పాటు ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం కల్యాణోత్సవ ఏర్పాట్లపై ఈవోను అడిగి తెలుసుకున్నారు. ఈ నెల 6న కల్యాణోత్సవ ఏర్పాట్లపై సంబంధిత విభాగాల అధికారులతో కలిసి సమీక్షించేందుకు బల్కంపేటలో పర్యటిస్తానని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఎన్.శేషుకుమారి, ఆలయ చైర్మన్ కొత్తపల్లి సాయిగౌడ్, పాలక మండలి మాజీ సభ్యులు అశోక్‌యాదవ్, ఎం.హనుమంతరావులతో పాటు ఆలయ అర్చకులు అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.
– అమీర్‌పేట్, జూలై 4

కల్యాణోత్సవానికి ముమ్మర ఏర్పాట్లు

అమీర్‌పేట్, జూలై 4: బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి కల్యాణోత్సవం సమీపిస్తుండడంతో ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయని ఎల్లమ్మ పోచమ్మ దేవాలయ ఈవో కత్తా అంజనీదేవి పేర్కొన్నారు. అశేషంగా తరలిరానున్న భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా సంబంధిత అధికారులతో కలిసి చేపడుతున్న చర్యలను గురువారం ఈవో కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆమె వెల్లడించారు.

- గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని క్యూ లైన్ల వెడల్పు తగ్గించడం జరుగుతోందని, దీంతో ఒకే వరుసలో కేవలం ఇద్దరు మాత్రమే ముందుకు కదిలేలా ఫతేనగర్, అమీర్‌పేట్, బీజేఆర్‌నగర్ల వైపు నుంచి కల్యాణ వేదిక వరకు నిర్మాణాలు జరుగనున్నాయన్నారు. ఈ మేరకు ఈ అంశంపై ఆర్ అండ్‌బీ అధికారులతో జరిగిన క్షేత్ర స్థాయి పరిశీలనలో వారికి వివరించడం జరిగిందని తెలిపారు.
- వయోధికులకు, సాధారణ, వీఐపీలకు వేర్వేరుగా నిర్మించే క్యూ లైన్లలో ప్రతి 100 ఫీట్లకు ఒక ఎగ్జిట్ పాయింట్ ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నట్టు తెలిపారు.
- క్యూ లైన్లలో భక్తులకు మంచినీరు అందించడంతో పాటు అత్యవసరమైన వైద్య చికిత్స అందించేందుకు ఆయా ఎగ్జిట్ పాయింట్లు ఉపయోగపడుతాయని వెల్లడించారు.
- భక్తులకు అత్యవసర పరిస్థితులు ఏర్పడితే వైద్యం అందించేందుకు వీలుగా ఆలయ చుట్టుపక్కల ఆరు వైద్య శిబిరాలతో పాటు అంబులెన్స్‌లు అందుబాటులో ఉంచుతున్నామన్నారు.
- మొబైల్ టాయ్‌లెట్ల సంఖ్య పెంచుతున్నట్టు తెలిపారు.
- లక్షలాదిగా తరలివచ్చే భక్తులకు అమ్మవారి ప్రసాదాన్ని అందుబాటులో ఉంచేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.
- వేడుకల్లో భాగంగా మూడో రోజున అమ్మవారి రథోత్సవానికి ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా రోడ్లపై గోతులు పూడ్చడం, అడ్డుగా ఉంటున్న చెట్ల కొమ్మలను తొలగించే పనులను ఆయా విభాగాలు చేపడుతున్నాయన్నారు.
- వీఐపీలకు ఇచ్చే పాసుల్లో వారికి అమ్మవారి దర్శన సమయాలను ముద్రించడం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో దేవాలయ చైర్మన్ కొత్తపల్లి సాయిగౌడ్, సూపరింటెండెంట్లు రమేష్, హైమావతిలు పాల్గొన్నారు.

సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న ఈవో కె.అంజనీదేవి

ఆర్టీసీ బస్సు ఢీకొని రైల్వే ఉద్యోగి మృతి

బేగంపేట్, జూలై 4: ఆర్టీసీ బస్సు ఢీ కొనడంతో ఓ రైల్వే ఉద్యోగి అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. ఈ ఘటన గురువారం రాత్రి బేగంపేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మూసాపేట్ అంజయ్యనగర్‌లో నివసించే టీ. విష్ణుప్రభు(58)సికింద్రాబాద్‌లోని చిలకలగూడ రైల్వే మెడికల్ స్టోర్‌లో పని చేస్తున్నాడు. గురువారం రాత్రి విధులు ముగించుకొని తన బైక్‌పై ఇంటికి బయలుదేరాడు. టివోలి టాకీస్ ప్రాంతంలో బోధన్‌కు వెళ్తున్న ఆర్టీసీ బస్సు విష్ణుప్రభుని ఎడమ వైపు నుంచి ఢీ కొట్టింది. ఈ ఘటనతో ఆయన బస్సు వెనక చక్రాల కింద పడి అక్కడకక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలంకు చేరుకొని విష్ణుప్రభు మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పార్క్ అభివృద్ధికి కృషి చేస్తా : ఎమ్మెల్యే తలసాని

బన్సీలాల్‌పేట్, జూలై 4 : పద్మారావునగర్‌లోని జీహెచ్ఎంసీ ప్రధాన పార్క్‌ను ఎవరూ ఊహించని విధంగా అభివృద్ధి చేశామని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఇటీవల జరిగిన వాకర్స్ అసోసియేషన్ ఎన్నికల్లో నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన మామిడి బాల్ రెడ్డి, ఇతర కార్యవర్గ సభ్యులు గురువారం మారేడ్‌పల్లిలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను అభినందించారు. పార్కు అభివృద్ధి కోసం, వాకర్ల సదుపాయాల కల్పన కోసం ఇంకా ఏవైనా అవసరముంటే తాను తప్పకుండా సహకరిస్తానని ఆయన తెలిపారు. సలహాదారులు కృష్ణారావు, చంద్రశేఖర్, జీకే.రావు, అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహ్మద్ లాయ క్, ఉపాధ్యక్షులు చక్రధర్ యాదవ్, కే.శ్రీనివాస్, ఎం.విజయ్‌కుమార్, జోషిలా ఎ మ్మా, కోశాధికారి కుషాల్, కార్యదర్శులు మధుసూదన్‌రెడ్డి, రమేశ్ కుమార్, భాస్కర్ గుప్త, గిరి, వివేక్, సత్యనారాయణ, వెంకటరమణలు పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే శ్రీ గణేష్

కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యే శ్రీ గణేష్ విజయం సాధించి నెల రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా కుటుంబ సమేతంగా కొల్లాపూర్‌లోని మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకొని అమ్మవారి శక్తిపీఠంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు తీర్థ ప్రసాదాలు అందించి ఆశీరదించారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్ నియోజకవర్గం అభివృద్ధికి మహాలక్ష్మి అమ్మవారి అనుగ్రహం ఎల్లప్పుడు ఉండాలని కంటోన్మెంట్ ప్రజలు ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. – మారేడ్‌పల్లి, జూలై 4:

ఆకట్టుకుంటున్న కళా సిల్క్ వస్త్ర ప్రదర్శన

చేనేత కళాకారులను మరింత ప్రోత్సాహించే లక్ష్యంతో హబ్సిగూడలోని ఐఐసీటీ స్టాఫ్ క్లబ్‌లో చేనేత హస్తకళల వస్తువుల ప్రదర్శనను నిర్వహిస్తున్నట్లు కళా సిల్క్ సొసైటీ ప్రతినిధి వికాస్ జైన్ గురువారం ఓ ప్రకటనలో తెలియజేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టే పోచంపల్లి చీరలు, బెడ్‌షీట్స్, వెస్ట్ బెంగాల్ జాంధాన్ని శారీస్, రాజస్థానీ కోటా శారీస్, మంగళగిరి, ఉప్పాడ, చీరాల, వెంకటగిరి, ధర్మవరం, శారీస్ కలంకారి చేనేత డ్రెస్ మెటీరియల్, లక్కో చికెన్ వర్క్ కుర్తిస్, వన్ గ్రామ్ గోల్డ్ ఆభరణాలు, తిరోక్క వస్త్రాలు యువతకు నచ్చే విధంగా వస్త్ర ప్రదర్శనలు అందుబాటులో ఉంచామని ఆయన తెలిపారు. ఈ ప్రదర్శన ఈనెల 22 వరకు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఉదయం 11 నుంచి రాత్రి 9 గంటల వరకు వస్త్ర ప్రదర్శన అందుబాటులో ఉంటుందని కావున ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.
– అడ్డగుట్ట, జూలై 4 :

బాలికను కిడ్నాప్ చేసిన తల్లీబిడ్డ అరెస్ట్

బేగంపేట్, జూలై 4: రోడ్లపై భిక్షాటన చేస్తున్న ఓ చిన్నారిని కిడ్నాప్ చేసిన తల్లీబిడ్డను గురువారం మార్కెట్ పోలీసులు అరెస్ట్ చేశారు. మార్కెట్ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మహారాష్ట్రకు చెందిన నంద ఉత్తమ్‌పవార్ భర్త మృతి చెందడంతో నలుగురు పిల్లలతో కలిసి సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ పరిసర ప్రాంతాల్లో యాచిస్తూ జీవనం సాగిస్తుంది. చిన్న పాపను తనవద్ద ఉంచుకొని మిగిలిని ముగ్గురు పిల్లలను భిక్షాటనకు పంపిస్తుంది. గత నెల 26న గురుద్వార,31 బస్టాప్ ప్రాంతంలో భిక్షాటన చేస్తున్న మూడేళ్ల దుర్గ అదృశ్యమైంది. దీంతో ఆమె తల్లి అదే రోజు మార్కెట్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న పోలీసులకు పల్నాడు దాచేపలికి చెందిన మల్ల గంగవ్వ ఆమె కూతురు మైనర్ ఇద్దరు కలిసి బాలికను కిడ్నాప్ చేసి అడ్డగుట్టలో సంచరిస్తున్న తెలిసింది. దీంతో వారిని అరెస్ట్ చేసి బాలికను హోంకు తరలించినట్టు పోలీసులు తెలిపారు. చిన్నారి దుర్గను చైల్డ్ హోంకు తరలించారు.

నేడు జరిగే మహాసభను జయప్రదం చేయండి

అడ్డగుట్ట, జూలై 4 : కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతూ కార్మికుల పక్షాన నిలబడి ఉద్యమాలు నిర్వహిస్తున్న భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా మూడో మహాసభను జయప్రదం చేయాలని సంఘం సికింద్రాబాద్ అధ్యక్షులు గౌరీ నాగరాజ్ కోరారు. ఈ నెల 5 న(నేడు) హైదరాబాద్ నారాయణ గూడలో భవన నిర్మాణ కార్మికుల జిల్లా మూడో మహాసభను నిర్వహిస్తున్న నేపథ్యంలో సికింద్రాబాద్ నుండి పెద్ద ఎత్తున కార్మికులు తరలిరావాలని కోరుతూ గురువారం తుకారాంగేట్‌లో మహాసభ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు రవి, రమేష్ నాయక్, బాబు శంకర్, భిక్షపతి, బాలు నాగరాజ్, సాయిలు, నరసింహ పాల్గొన్నారు.

పహాడి హనుమాన్ దేవాలయం సమీపంలో రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగునీరు

అధికారులు స్పందించేది ఎప్పుడో..!

అవస్థలు పడుతున్న పాదచారులు, వాహనదారులు

తుకారాంగేట్ శ్రీ పహాడి హనుమాన్ ఆలయం నుంచి ఆర్‌సీసీ మైదానం వెళ్లేదారిలో నిత్యం డ్రైనేజీనీరు పొంగిపొర్లుతుండడంతో ఆ దారిగుండా రాకపోకలను సాగించే పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఈ విషయమై అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్ళినా వారు ఏ మాత్రం స్పందించడం లేదని ఆరోపిస్తున్నారు. నిత్యం రోడ్డుపై మురుగునీరు ప్రవహిస్తుండడంతో పహాడి హనుమాన్ ఆలయానికి వచ్చే ప్రజలు సైతం దుర్వాసనను భరించలేకపోతున్నారని, అంతేకాకుండా మురుగునీటిలో నుంచే ఆలయానికి పోవాల్సిన ఉన్నదని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మురుగునీటి సమస్యకు పరిష్కారం చూపాలని పలువురు స్థానికులు కోరుతున్నారు.
– అడ్డగుట్ట, జూలై 4 :

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి

బీజేపీ మహంకాళి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి

అడ్డగుట్ట, జూలై 4 : అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని తప్పకుండా అమలు చేయాలని బీజేపీ మహంకాళి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో గురువారం మారేడ్‌పల్లి తహసీల్దార్ కార్యాలయంలో సిబ్బందికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేకల సారంగపాణి హాజరై ప్రసంగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చి ఎనిమిది నెలలు కావస్తున్నా.. ఇచ్చిన హామీలను మాత్రం అమలు చేయడం లేదన్నారు. పరిపాలనపై చిత్తశుద్ధి లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆయన ఎద్దేవా చేశారు. ఆచరణ సాధ్యం కానీ హామీలతో గద్దెనెక్కి ఇప్పుడు వాటి ఊసే ఎత్తడం లేదన్నారు. మహిళలకు మహాలక్ష్మి పథకం, పెళ్లి చేసుకున్న వధువుకి ఇస్తానన్నా తులం బంగారం మాట ఏమైంది ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా అధ్యక్షురాలు అనిత, సీనియర్ నాయకులు నాగేశ్వర్ రెడ్డి, మహిళా నాయకురాళ్లు లలిత, అనూష, వైశాలి, కళావతి, సరోజ, లక్ష్మి పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయ సిబ్బందికి వినతిపత్రాన్ని అందజేస్తున్న బీజేపీ నాయకులు

విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ

బోయిగూడ పాఠశాలలో నోట్ పుస్తకాలు అందజేస్తున్న వైశ్య యూత్ అసోసియేషన్

బన్సీలాల్‌పేట్, జూలై 4 : న్యూబోయిగూడలోని సున్నంబట్టి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం సికింద్రాబాద్ వైశ్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 150 మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలు, బ్యాగులు, స్టేషనరీ సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు జోగిపర్తి నిఖిల్ గుప్త మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణ, సమయపాలన, చిత్తశుద్ధితో చదువుకోవాలన్నారు. ఈ పాఠశాలను తాము దత్తత తీసుకుని ప్రతి ఏటా విద్యార్థులకు కావాల్సిన సామగ్రిని సమకూరుస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాచమల్ల వినీత్ గుప్త, కోశాధికారి బూరుగు సందీప్, మాజీ అధ్యక్షులు పి.అభిషేక్, పి.జగన్, పాఠశాల విద్యార్థుల తరపున హెచ్ఎం పుష్పలత, పూర్వ హెచ్ఎం ప్రభాకర్‌లు దాతలకు ధన్యవాదాలు తెలిపారు.

PUBLIC NOTICE

IN THE COURT OF THE HON'BLE JUDGE FAMILY COURT, MEDCHAL MALKAJGIRI DISTRICT AT: MALKAJGIRI

F.C.O.P.NO. 1495 OF 2022

BETWEEN:
Smt.Chakkilam Sujatha
W/o. Vellupuri Suryanarayanamurthy,
A/a. 48 Yrs, Occ: Pvt. Employee,
R/o. H.No. 3-4-63/19/3A,
Sri Ramanapuram Colony, Ramanthapur,
Gulanaliguda, Ranga Reddy-39
...Petitioner

AND

Vellupuri Suryanarayana Murthy
S/o. Late V.Srinivas Rao, A/a. 48 Yrs,
Occ: Pvt.Employee, O/a. Cholamandal
M.S. General Insurance,
H.No. 1-2-73/2, 1-2-63 & 64,
Flat No.302, 3rd Floor, SR Arcade,
Parklane, Hyderabad.
...Respondent

Please take notice,
In the above matter, petitioner filed the O.P. for Decree of Divorce against the respondent and the matter is posted on 10-08-2024 for the appearance of the respondent. Hence this notice.

//BY ORDER OF COURT//

Sd/- H.VANITHA JAIN, ADVOCATE HIGH COURT OF HYDERABAD
O/a. 1st Floor, H.No.1-1-27/2,
Raja Rajeshwari Nagar, Kapra,
Medchal-Malkajgiri District-500062.
Cell No. 9030330551/7897891005

బాలుడిని చేరదీసిన రైల్వే పోలీసులు

మారేడ్‌పల్లి, జూలై 4: ఇంటి నుంచి పారిపోయి వచ్చిన ఓ బాలుడిని సికింద్రాబాద్ రైల్వే పోలీసులు చేరదీసి చైల్డ్ లైన్ ప్రతినిధులకు అప్పగించారు. గురువారం ఉదయం రైల్వే ఎస్ఐ రమేష్, సిబ్బంది ఎస్.కె. మహబున్ని విధు లు నిర్వహిస్తుండగా ఎం. వెంకటేశ్వర్లు (11) ఆరో తరగతి చదువుతున్న ఓ బాలుడు ఒంటరిగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ప్లాట్ ఫారం పై ఉండడంతో విధు లు నిర్వహిస్తున్న రైల్వే పోలీసు సిబ్బంది ఆ బాలుడి వద్ద వెళ్లి ఆరా తీశారు. తల్లిదండ్రులకు చెప్పకుండా ఇంటి నుంచి పారిపోయి వచ్చానని బాలుడు చెప్పడంతో వెంటనే వెంకటేశ్వర్లును చేరదీసి చైల్డ్ లైన్ ప్రతినిధులకు అప్పగించారు. అనంతరం కుటుంబ సభ్యులకు సమాచారం అందించినట్లు తెలిపారు.

చైల్డ్‌లైన్ ప్రతినిధులకు విద్యార్థి వెంకటేశ్వర్లును అప్పగిస్తున్న రైల్వే పోలీసులు